వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లోకి వలసలు

యాదగిరిగుట్ట, నవంబర్ 13 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుందని, స్వచ్ఛందంగా సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు మద్దతు పలుకుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లికి చెందిన 200 మంది గొర్ల కురుమ సంఘం నాయకులు, మైలారంమీదితండా నుంచి 50 మంది, గుండాల మండలంలోని అనంతారానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, ఆలేరు మండలంలోని గుండ్లగూడేనికి చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కేతావత దీప్లానాయక్ తోపాటు 50 మంది, టంగుటూరుకు చెందిన 200 మంది కాంగ్రెస్, సీపీఎం నాయకులు, తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లికి చెందిన హమాలి సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు గుర్రాల రాములుతోపాటు 150 మంది, రాజాపేట మండలంలోని పాముకుంటకు చెందిన 200 మంది కాంగ్రెస్ నాయకులు, కుర్రారం గ్రామానికి చెందిన 50 మంది హమాలీ సంఘం నాయకులు, బేగంపేటకు చెందిన 150 మంది, బీడీ కార్మికులు, చల్లూరు గ్రామానికి చెందిన 50 మంది నాయకులు, ఇస్లాంనగరం నుంచి 50 మంది, బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు నుంచి 100 మంది కాంగ్రెస్ యువజన నాయకులు, 4వ వార్డు నుంచి 50 మంది, మార్కండేయ కాలనీ నుంచి 50 మంది, సిల్క్‌నగర్ నుంచి 50 మంది నాయకులు, తుర్కపల్లి మండలంలోని కేవులతండాకు చెందిన 50 మంది కాంగ్రెస్, విద్యార్థి సంఘం నాయకులు, యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాల్గొన్నారు.

3 గంటల విద్యుత్ కావాల్నా.. 24 గంటలు ఇచ్చే సర్కార్ కావాల్నా

- రైతులు ఆలోచించుకోవాలి
- అడ్డగూడూరు మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- పాల్గొన్న ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పలువురికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు, నవంబర్ 13 : రైతులు కాంగ్రెస్ చెబుతున్న 3 గంటల విద్యుత్ వైపు ఉంటారా.. లేక సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉచితంగా అందిస్తున్న 24 గంటల విద్యుత్ వైపు ఉంటారో ఆలోచించుకోవాలని బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని డి.రేపాక, కంచనపల్లి, బొడ్డుగూడెం, చిర్రగూడూరు, కోటమర్తి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు త్వరలో బస్వాపురం ప్రాజెక్ట్ గుండా కాళేశ్వరం జలాలు రానున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 6 మండలాలకు కాళేశ్వరం జాలాలతో దాదాపు 95 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. రూ.50 లక్షలతో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. తుంగతుర్తి నియోజక వర్గంలో 50 వేల మందికి ఆసరా ఫించన్లు, 95 వేల మందికి రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు పార్టీ లకతీతంగా అందుతున్నట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డు దారులకు కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందివ్వడంతో పాటు గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును దశల వారీగా అర్హులైన వారికి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అడ్డగూడూరు మండల ఎన్నికల ప్రచారంలో మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కండ్ల ముందు కనిపిస్తున్న తుంగతుర్తి నియోజక వర్గ అభివృద్ధిని చూసి పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. పురుగుల అజయ్, పంగ నర్సింహ, ఆరే పవన్, అన్నెబోయిన దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు జంగ శ్రీను, శాఖ గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు జంగ నర్సయ్య, పురుగుల పెద్ద మల్లయ్య, ఇక్కిరి నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు : కంచర్ల రామకృష్ణారెడ్డి

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు కొత్తగా వాళ్లు ఏమి చేస్తారన్నారు. కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పే దమ్ము ఆ పార్టీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు దొరకక బీఆర్ఎస్ నుంచి తీసుకుని, పార్టీ సభ్యత్వం లేని వారికి ఎమ్మెల్యే సీట్లు ఇస్తున్నట్లు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి రేటేంతరెడ్డిగా మారడని దుయ్యబట్టారు. 10 హెచ్‌పీ మోటార్లు రైతులు ఉపయోగించరని వ్యవసాయం మీద కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నట్లు విమర్శించారు. కంచనపల్లి గ్రామానికి చెందిన రైతు హన్మకొండ ఆనందాచారి రైతు బంధు ద్వారా వచ్చిన డబ్బులు రూ.50 వేలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఎన్నికల ఖర్చు కోసం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి హేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, నాయకులు కంచర్ల చలపతిరెడ్డి, కన్న వీరస్వామి, చిత్తలూరి నరేశ్, వెంపల్ల నర్సిరెడ్డి, కుకునూరు వెంకట్‌రెడ్డి, ఎల్లంల వీరాస్వామి, కమ్మంపాటి పరమేశ్, పాశం విష్ణువర్ధన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

డి.రేపాకలో ప్రచారానికి హాజరైన స్థానిక ప్రజలు

సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి

నూతనకల్, నవంబర్ 13 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును చూసే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన అన్నెం మహి, వంశీ, బండపెల్లి సంపత్, ఇరుగు పెద్ద మధు, నర్సయ్యతో పాటు మరో 10 మంది ఎంపీపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వివక్ష చూపని అభివృద్ధి పాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బద్ధం ప్రశాంత్‌రెడ్డి, మొగుళ్ల వెంకన్న, బత్తిని లింగయ్య, సైదులు పాల్గొన్నారు.

కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

నాగారం : ఫణిగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య

మద్దిరాల మండల కేంద్రంలోని మొదటి బూత్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి, నవంబర్ 13 : బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని మూడో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మాజీ ఎంపీపీ సతీశ్ పాల్గొన్నారు.

ఫణిగిరిలో ఇంటింటి ప్రచారం..

నాగారం : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని ఫణిగిరి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న తీరు, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల నాయకులు కల్లెట్లపల్లి శ్రీనివాస్, జంపాల రాజు, చైర్మన్ సతీశ్, ఉప సర్పంచ్ ఎర్ర నరేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు నాతి మహేశ్, చిలుకూరి చిరంజీవి, తీగుళ్ల యాదగిరి, అశోక్, పద్మయ్య, లాజర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంలోని మొదటి బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. శేరి దామోదర్‌రెడ్డి, సాదు భాస్కర్‌రెడ్డి, ఏలేటి లింగారెడ్డి, శేరి వెంకట్‌రెడ్డి, కోండ్ర సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు మద్దిరాలలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

మద్దిరాల, నవంబర్ 13 : మండలంలో మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ తెలిపారు. ఉదయం చిననేమిల గ్రామంలో ప్రచారం మొదలై గుట్టకాడితండా, మామిండ్లమడవ, తూర్పుతండా, జి కొత్తపల్లి, ముకుందాపురంలో కొనసాగి మద్దిరాలలో ప్రచారం ముగియనున్నట్లు వెల్లడించారు.

టీఎమ్మార్పీఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడిగా వంగపల్లి ఉప్పలయ్య

యాదగిరిగుట్ట, నవంబర్ 13 : టీఎమ్మార్పీఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడిగా వంగపల్లి ఉప్పలయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆలేరులో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేశ్, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి కుమ్మరికుంట్ల గణేశ్ పాల్గొన్నారు.